

# ప్రోష్తం

- ఐ.ఎ.నరసింహం



శరీరం విషయంలో కాకపోయినా వంట విషయంలో మాత్రం భీముడంతటి ప్రతిభావంతుడు పుల్లన్న పంతులు. ఆయన చేతి వంట తినని వారు బహుశా ఆ ప్రాంతంలోనే లేరంటే అతిశయోక్తి కాదేమో.




ఒకమ్మాయి రజస్వల అయినా, ఒకబ్బాయికి పెళ్ళి కుదిరినా, ఒక వృద్ధుడు తుదిశ్వాస విడిచినా బంధువుల కంటే ముందు పుల్లన్న పంతులుకే వర్తమానం అందిపోతుంది. దాంతో నిర్ణయించిన తేదీకి, నిర్దేశిత స్థలానికి ఓ పొడవాటి బూరెల చట్రం, ఓ అట్లకాడ పట్టుకు బయలుదేరి పోతాడాయన.

ఆ రోజు-

ఓ మండలాధికారి అమ్మాయి పెళ్ళి. అతడు తన ప్రజల మధ్య ఎంతటి కీర్తి ప్రతిష్ఠలు గలవాడో నిరూపించుకునేందుకు ఇదే సమయమన్నట్టు ఆలోచించుకున్నాడో ఏమో మరి- బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేశేసాడు.

భారీగా వేసిన పచ్చని కొబ్బరాకు పందిట్లో ఒకచోట డోలు సహనాయ్ వాద్యాలు మరో చోట బ్యాండ్ మేళం. పందిరికి కట్టిన బాకాలలోంచి నిర్విరామ సినీ సంగీతం...

పట్టు చీరెల గరగరలు, పాలిస్టర్ బట్టల రెపరెపలు, పిల్లల అల్లర్లు, పెద్దల బాధ్యతతో కూడిన అరుపులు... అక్కడంత గందరగోళంగా ఉంది.

ఆ వూళ్లో వున్న మొత్తం విద్యుత్ తన రోజు సొంతం చేసుకున్నట్టుగా డెకరేషన్.

ఉదయం ఆరు గంటల సమయం

వంట పాకలో వున్న పుల్లన్న పంతులుకిదేమీ పట్టనట్టుంది. ఓ ఐదు మూరల గావంత కట్టుకుని, మరో చిన్న గావంచాను చుట్టుకుని, అక్కడ పొడవుగా తవ్విన గాడి పొయ్యిలో కర్రలు పెడుతున్నాడు.

"ఏమండోయ్ పంతులు గారు.... మీరింకా పొయ్యి ముట్టించలేదా... అయ్యబాబోయ్ ఉప్మా...టీ... త్వరగా కావాలండి !...." ఓ మహిళ ఆందోళనగా వచ్చి చెప్పింది.

"ఎంతసేపమ్మా పొయ్యిలో కిరసనాయిలు పోసేశాను. ఇంక అగ్గిపుల్ల గియ్యడమే తరువాయి. ఉప్మా ఏమాత్రం చెయ్యాలో చెప్తూ, ఓ కళాయి నా ముందర పడెయ్యండి చాలి" అన్నాడు పుల్లన్న పంతులు.

ఒక్కసారి బెదిరిందావిడ. ఇంక ఇతగాడికి తొందర పెడితే అది తెండి... యిది తెండి అని యింకెన్ని చెప్తాడో అనుకుంటూనే ఏదో సమాధానం చెప్పి అక్కడ నుండి వెళ్ళిపోయింది.

పొయ్యి అంటించాడు పుల్లన్న పంతులు. దాని మీదో ప్రక్క నల్లటి విశాలమైన కళాయి పెట్టి మరో ప్రక్క ఓ ఇత్తడి బిందెతో నీళ్ళు పడేశాడు.

వంట పాకలో జనం ఆట్టె కనిపించలేదు. గుండె గుభేల్ మందతడికి.

సాధారణంగా తనెక్కడికి వంటకెళ్ళినా ఆ యింటి వాళ్ల సహాయ సహకారాలు చాలా వుంటాయి. ఇంక ఇక్కడ అందరూ ముస్తాబులై దర్జా వెలగబెడుతున్నట్టున్నారు. ఎవరికి ఏ పని చెప్పి తన పని చేసుకుపోవాలో బోధపడక అప్పుడే అటుగా వస్తున్న ఓ పద్దెనిమిదేళ్ల అమ్మాయితో-

"అమ్మలూ... అర్జంటుగా గోధుమ నూక కావాలి. తరువాత ఉల్లిపాయలు తరిగి పోపు అమర్చే వారు కావాలి. నువు త్వరగా వెళ్ళి నాకు సహాయంగా కొందరాడవాళ్లను రమ్మని చెప్పగలవా?" అన్నాడు.

ఆ అమ్మాయి అతని వేపు అదోలా చూసింది. "బాగుందండీ: నేనీ ఇంటికి వచ్చిన చుట్టాలమ్మాయిని- నాకెవరూ తెలీదు. మా నాన్నగారు వంట పాకల్లో కెళ్లి కొంచెం టీ తీసుకురమ్మంటే వచ్చాను" అందా అమ్మాయి.

గుండె జారిపోయింది పుల్లన్న పంతులుకి.

"ఏమండోయ్ పంతులు గారు నూనె డబ్బా ఇంకా కొట్టనే లేదు. నీళ్లు పోసి తాళింపు పెట్టేస్తున్నారా ఉప్మాకి.... భలేవారండీ!" అంటూనే ఒక వ్యక్తి డబ్బా తెచ్చి అతని ముందు పెట్టాడు.

"చూడండీ బాబు నాకెక్కడ ఏ వస్తువులున్నాయో ఎలా తెలుస్తాయి చెప్పండి. మీలో కొంతమంది ఇక్కడుంటేనే గానీ అనుకున్న సమయానికి పనులు కావు." అన్నాడు పంతులు మళ్లీ.

"బాగానే ఉంది. మేమే సహాయపడితే మీరెందుకు? వంట మనిషిగా వచ్చిన తరువాత మీరే ఆ బాధ్యతలు తీసుకోవాలి" అనగానే పుల్లన్న పంతులుకి చెమట పట్టిపోయింది.

పొయ్యిమీద కళాయి మాడిపోతోంది. బిందెలో నీళ్లు సలసలా కాగిపోతున్నాయి. ఓ ఆలోచనొచ్చింది. వెంటనే ఆ కళాయికి రెండు గోనె పట్టా ముక్కలతోనూ బయటకు తీసి ఆ బిందెలో నీళ్లు సగానికి తగ్గించి ఇంత టీ గుండ. పంచదార పడేసి వదిలేశాడు.

సరిగ్గా అప్పుడే కొందరు యువకులు వంట పాకలోకి ప్రవేశించి-

"ఆఁ! పంతులుగారు కార్యక్రమం ఏంతవరకూ వచ్చింది. టీ టిఫిన్ రెడీనా..." అన్నారు.

వారిని చూడగానే పుల్లన్న పంతులుకి వెన్నులోంచి వణుకు పుట్టింది. అందరి మాటా ఏమో గానీ కలియుగ వానరులు లాంటి ఈ యువకులు మాత్రం తనని ఊరకనే విడిచిపెట్టరు. అనుకుంటుండగా

"అయ్యబాబోయ్ ఈ బిందెలో ఉన్నది బ్లాక్ టీ రా" అన్నాడొకడు.

"ఔను బాబు ఇంకా పాలు రాలేదు" అన్నాడు పంతులు. ఆ మాటకు ఏదో సమాధానంగా

పెళ్ళివారింట్లో పాలుండకపోవడమేమిటండీ. కాకపోతే ఉన్న పాలు మీ పొట్టలోకి చేరిపోయి ఉంటాయి" అన్నాడింకొకడు.

అదో పెద్ద జోకైనట్టు మిగతా కోతులన్నీ ఒక్కసారి కిచకిచలాడాయి.

వారి గందరగోళానికి తమాయించుకుంటూనే ఓ చిరునవ్వు వారి ముఖాన పారేశాడు పంతులు.

ఓ గంట గడిచింది.

ఎలాగోలా ఉప్మా టీ తయారైనాయి. అవి అందించడం కోసం పోటీలు పడి వచ్చేశారు జనం.

వారి వేపు అదోలా చూస్తూనే తన తరువాత కార్యక్రమానికి ఉపక్రమించాడు పుల్లన్న పంతులు.

పందిరి ప్రశాంతంగా ఉంది. అంటే అక్కడ అందరూ అల్పాహారంలో నిమగ్నమయినట్టు ఆలోచించుకున్నాడాయన.

ఉదయం తొమ్మిది గంటలు దాటిన తరువాత కాబోలు కొంతమంది మహిళలు అక్కడికి హాజరై, కూరగాయలు తరగటం, ఉల్లిపాయలు వలవటడం, కొబ్బరి చిప్పలు కోరటం.... వంటి పనుల్లో సహకరించారు.

అంతవరకూ ఎవరెవరు ఎక్కడెక్కడ కాలక్షేపం చేసినా పదకొండున్నర అవుతుండగా ఒక్కొక్కరూ వచ్చి ఆ పందిరిలో వాల్చిన కుర్చీల్లో అంటుకుపోయి కూర్చుండిపోయారు.

"ఏమండోయ్ పంతులుగారు వంట పూర్తయినట్టేనా?" ఓ వ్యక్తి గాభరాగా వచ్చి అడిగాడు.

"ఆఁ! మరో పావు గంటో అరగంటలోనో పూర్తి కావచ్చు-

పులిహార, వంకాయ బంగాళాదుంప, గుమ్మడికాయ కూర, సాంబారు, కొబ్బరి పెరుగు పచ్చడి రెడీ అయినాయి. జీడిపప్పు పంచదార పడేస్తే సేమ్యా అయిపోయినట్టే, బూరెల పెనంలో నూనె మరుగుతోంది" ఒక్క గుక్కలో సమాధానం చెప్పాడు పంతులు.

"అయ్యబాబోయ్ యింక బూరెలు తయారు కాలేదా...." ఐన అయిటమ్సుకి అతడు సంతోషించలేదు గానీ అవని బూరెల విషయంలో మాత్రం తెగ ఆందోళన పడిపోయాడు.

మధ్యాహ్నాం పన్నెండు గంటలు దాటింది. వడ్డన ప్రారంభమయింది. ఒకే వస్తువును నలుగురు పట్టుకెళ్తున్నారు. మళ్లీ అదే వస్తువు కోసం మరో ఇద్దరు ముగ్గురు వంట పాకలోకి వచ్చి అడుగుతున్నారు.

ఎవరి ఆందోళనకు చలించక మరెవరి మాటలకి సమాధానం చెప్పక తన పనేదో తను నింపాదిగా ఒర్పుగా, నేర్పుగా చేసుకుపోతున్నాడాయన.

"ఏమండోయ్ గుమ్మడి కాయకూర యిక్కడైపోయింది.... యింకెక్కడుంది? పాయసంలో గరిటె లేదు ఎలా తియ్యడం? పులిహారలో ఉప్పు చాలదట కలపండి. అర్జంటుగా ఆ బూరెల పెనంలో కొన్ని అప్పడాలు వెయించమంటున్నారు" ఇలాంటి మాటలతో ఆందోళన చెందుతున్న మనుషుల మధ్య పుల్లన్న పంతులు నలిగిపోక తప్పలేదు.

మరో రెండు గంటలు గడిచింది.

"ఏమండోయ్ పంతులుగారు యిప్పుడికిప్పుడే మరికొంతమంది మనుషులొచ్చారు ఏంచేస్తారు?... రైసు చాలనట్టుంది... మీరా ప్రయత్నంలో వుండండి" ఓ లావుపాటాయన వచ్చి ఓ ఆర్డరుజారీ చేసి వెళ్ళాడు.

పుల్లన్న పంతులుకి ప్రాణాలెగిరి పోయి నట్టైనాయి. ఇంతవరకూ తనెలా కష్టపడ్డాడో తన నే శక్తి అంత పని చేయించిందో తెలీదు గానీ అప్పుడు మాత్రం మరి వండలేనేమో అనుకున్నాడు బాధగా.

సరిగ్గా ఆ క్షణంలోనే-

"నేనీ ఇంటర్వ్యూలో సెలెక్ట్ కావాలే గానీ మన దరిద్రం వదిలి పోతుందమ్మా ముఖ్యంగా నాన్నగారలా పొయ్యల దగ్గర శలబంలా మాడిపోతున్న దౌర్భాగ్యం తప్పి పోతుంది. నిజానికి నేనొక్కడినే ఆ ఉద్యోగానికి అన్ని అర్హతలూ వున్న వాడిని...." ఆ రోజు జరగబోయే ఇంటర్వ్యూ విషయం. తమ వంటకు బయలుదేర్తుతున్న నమయంలో కొడుకు అరవింద్ తల్లితో అంటున్న మాటలు గుర్తుకొచ్చే నరికి తనలో అంతవరకూ ఆవహించిన బడలిక వటాపంచలైపోయినట్టయింది. ఆ ఆనందంలో ఒక చోట ఓ రెండు నిమిషాల పాటు అచేతనంగా నిలబడిపోతే-

"ఏమిటండి వంతులు గారు అవతల జనాలు మా మీద యుద్ధం చేసేస్తుంటే మీరు నిమ్మకు నీరెత్తినట్టు నిలబడిపోయారు. భలే వార్ని బుక్ చేశారండి మా పెళ్లివారు. "ఒక వ్యక్తి కఠినంగా తన ముఖం ముందరే అనేశాడు.

ఐనా బాధ వడలేదాయన.

"అబ్బే మీరేం కంగారు వడొద్దు ఓ వది నిముషాలాగండి. అన్నం రెడీ అయిపోతుంది కూరలన్నీ వుండనే వున్నాయి" అన్నాడు పుల్లన్న వంతులు.

* * *

పెళ్లి బ్రహ్మాండంగా జరిగిపోయింది. సాయంత్రం ఆరుగంటల ముహూర్తం కావటాన రాత్రి వది గంటల నరికి అక్కడ వాతావరణం ఒక్కసారి స్తంభించిపోయింది.

ఎంతమంది వెళిపోయారో వున్న వారు ఎక్కడెక్కడున్నారో, ఎవరేం చేస్తున్నారో ఆయనకేమాత్రం తెలిసి రాలేదు.

తన ఒప్పందం ప్రకారం తన కార్యక్రమం పూర్తయినట్టు మాత్రం గ్రహించి తృప్తిగా ఊపిరి పీల్చుకున్నాడు.

బాధ్యత తరుముతుండగా తన నర్వాంగాలూ నిర్విరామంగా. వని చేస్తుండగా వేయని ఆకలి. ఆ క్షణంలో నిద్ర లేచినట్టైతే ఒకసారి చుట్టూ చూశాడు.

ఓ అల్యూనిమియం బకెట్‌లో సాంబారు పుల్లవానన కొడుతోంది. మిగిలిపోయిన కూరల్లో ఏ కూర ఏమిటో పోల్చుకోలేనంతగా తయారై ఒక చోట ఇల్లు అలకడానికి వేసిన పేడముద్దలా కనిపించింది. అడుగంటిన సేమ్యా పాత్ర మీద ఈగలు స్వైరవిహారం చేస్తున్నాయి.

అంతవరకూ ఘుమ ఘుమ వాననలతో కలకలలాడే వంటపాక మురికి గుంటలా తయారైంది.

అంతే-

ఒక స్టీలు బకెట్‌లో అడుగున కొంచెం మజ్జిగ కనిపిస్తే అందులో కొంచెం నీళ్ళు కలుపుకొని గటగటా తాగి క్షుద్బాధ తీర్చుకుని బయట వడ్డాడాయన.

* * *

"ఏమేమ్ అరవిందొచ్చాడా వెళ్ళిన వనేమయింది? కాయా వండా" ఇంట్లోకి అడుగు పెడుతూనే అడిగాడు పుల్లన్న వంతులు భార్యతో.

"ఏమయిందో ఏమో రేపు మీరు నుబ్బరాయుడి గారింటికి వంట కెళ్ళేటప్పుడు మాత్రం చెప్పమన్నాడు- తనూ బయలుదేరతాడట" కళ్లొత్తుకుంటూ అందామె.



"వడకలకి ఇబ్బందిగా ఉంటే మా ఆయనకి ఓ కుర్చీ ఇవ్వండి చాలు" అని బంధువు లింటికి వెళ్ళిన సావిత్రి చెప్పింది.

"మీ ఆయన కుర్చీలోనే రాత్రంతా నిదుర పోవడం కష్టం కదా?" అనుమానంగా సావిత్రిని అడిగింది బంధువులామె.

"ఆయనకేం కష్టం లేదు. ప్రతి రోజూ ఆఫీనులో వగలంతా ఆయన కుర్చీలోనేగా నిద్రపోయేది!" అని ఠక్కున చెప్పింది సావిత్రి.

బిందు
శ్రీహరికోట-524 124

# గడ్డి భూముల నంరక్షణ

నేడు వర్యావరణ వరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా అడవుల నంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడుతోంది. ఈ ధోరణిలో మార్పు రావలసియున్నది. గడ్డి భూముల అవరణ వ్యవస్థ సైతం అత్యంత ప్రాముఖ్యత గలదే. అనేక జీవజాతుల మనుగడకు ఆధారమైన, గడ్డిభూముల నంరక్షణ ప్రాధాన్యత ప్రాతివదికన చేవట్టవలసిన నమయం ఆనన్నమైంది.

ప్రవంచ వ్యాప్తంగా తక్కువ వర్షపాతం గల ప్రాంతాల్లో రకరకాల గడ్డిభూములు పెరుగుతున్నాయి. వీటిలో డౌన్సు [ఆస్ట్రేలియా], నవన్నావెల్డ్స్ [ఆఫ్రికా], ప్రయరీలు [ఉత్తర అమెరికా], స్టెప్పీలు [యూరప్] ముఖ్యమైనవి.

నువిశాలమైన ఈ గడ్డిభూములు ఎంతో వైవిధ్యంగల జీవజాతుల నిలయాలుగా ఉన్నాయి. జనాభా పెరుగుదల, పారిశ్రామికీకరణ, వట్టణాల వృద్ధి వల్ల గడ్డిభూములు సైతం కుంచించుకుపోతున్నాయి. ఆస్ట్రేలియా జాతీయ వరిశోధనా నంస్థ. ప్రాంతీయ అధివతి డా. బాజ్ క్లైమెంట్స్ ప్రకారంగా ప్రవంచ వ్యాప్తంగా గల గడ్డిభూములపై వాణిజ్య విధానాలూ, నేల అభివృద్ధి, వాతావరణ మార్పు సైతం ప్రభావం చూవుతున్నట్లు తెలుస్తోంది.

ఈ మధ్యే ఆస్ట్రేలియాలో నిర్వహించబడిన ఇంటర్నేషనల్ గ్రాస్ లాండ్స్ కాంగ్రెస్ నిర్వాహకులు ప్రవంచ వ్యాప్తంగా గల గడ్డిభూముల నంరక్షణ దశాబ్దాన్ని ప్రతిపాదించారు. గడ్డి భూముల్లో ఆవానం ఉంటున్న జన్యువైవిధ్యంగల జీవజాతుల నంరక్షణకై ఇది ఎంతో అవనరం.

యూరప్ ఉత్తర అమెరికాల్లోని నమశీతోష్ణ గడ్డి మైదానాలు గోధుమ వంటకు ప్రఖ్యాతి గాంచినవి. నేడు ప్రవంచంలోని అనేకప్రాంతాల్లో వ్యవసాయం నష్టాల్ని తెచ్చే కార్యక్రమంగా మిగిలిపోతోంది. ఈ పోకడకు అడ్డుకట్ట వేయవలసిన అవనరంఎంతైనా ఉంది. వ్యవసాయంలో కూడా ఇతర రంగాల్లో మాదిరిగా పెట్టుబడులకు తగిన లాభాలు వచ్చేట్లు చూడాల్సిన ఆవశ్యకతను నమావేశంలో పాల్గొన్న శాస్త్రజ్ఞులు నొక్కిచెప్పారు.

ఇంటర్నేషనల్ గ్రాస్ లాండ్స్ కాంగ్రెస్ న్యూజిలాండ్‌లోని పాల్మెస్టన్ నార్త్‌లోను మరియు క్వీన్స్‌లాండ్‌లోని రాకాంప్టన్‌లోను నిర్వహించబడింది. రాకాంప్టన్‌లో జరిగిన నమావేశానికి నూరు దేశాల నుండి నుమారు 1300 ప్రతినిధులు హాజరయ్యారు. ఈ, నమావేశంలో పాల్గొన్న ప్రతినిధులను వారి వరిశోధనలు గడ్డిభూముల అవనరాలు, గడ్డి భూముల్లో వ్యవసాయం చేసేవారికి ఎంతవరకు ఉవయోగవడగలవో వరిశీలన చెయ్యాల్సిందిగా కోరారు.

క్వీన్స్‌లాండ్ [ఆస్ట్రేలియా]లో జరిగిన నమావేశ చైర్మన్ డా. బారో వాకర్ ప్రకారంగా, గడ్డి భూములపై మరింతగా వరిశోధన చేయవలసిన నేటి తరుణంలో,అనేక దేశాలు ఇందుకై కేటాయిస్తున్న మొత్తాలు తగ్గిపోవడంపై ఆందోళన వెలిబుచ్చారు. వర్యావరణ శాస్త్ర రీత్యా వర్షాధార అరణ్యాలు ఎంత ముఖ్యమైనవో,గడ్డి భూములు కూడా అంతే ముఖ్యమైనవి. ఆస్ట్రేలియాలోని గడ్డి భూములు ఐదు బిలియన్ల డాలర్ల విలువ చేస్తాయని, ఆయా ప్రభుత్వాలు, విధాన నిర్ణేతలు గడ్డి భూముల నంరక్షణ, అభివృద్ధికి తగిన ప్రాముఖ్యత ఇవ్వడంలేదని తెలుస్తోంది. గడ్డి భూముల నంరక్షణ కేవలం వ్యవసాయదారులకు మాత్రమే నంబంధించినది కాదు అది నేడొక వర్యావరణ, సామాజిక నమస్య కూడా. ఈ నేవథ్యంలో ప్రభుత్వాలు, స్వచ్ఛంద వంస్థలు తమ దృక్పథంలో మార్పు తెచ్చుకోవలసిన అవనరం ఏర్పడింది.

\- నమ్మెట